RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 37 పేజీలు: 04 మంగళవారం 22 జులై 2025



# జీవో 49 నిలిపివేత


మన సాక్షి గొంతుక డెస్క్ కొమురంభీం కన్జర్వేషన్ కారిడార్ ఏర్పాటు కోసం జీవో 49ను విడుదల చేసింది ప్రభుత్వం. ఆదివాసీల అనుమానాలు, ఆందోళనలతో జీవో 49 నిలిపివేసిందిఅటవీశాఖ అదికారులు, స్థానిక ప్రజాప్రతిని ధులతో మంత్రులు సమావేశాలు నిర్వహించి పూర్తి వివరాలు సేకరించారు. ఈ పరిణామాల దృష్ట్యా జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే నుంచి తాజాగా నివేదికలు తెప్పించుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం జీవో 49ని నిలుపుదల చేసేందుకు నిర్ణయించి అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆహ్మద్ నదీం జీవో 49ని నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జీవో 49 రద్దు చేయడం హర్షణీయమని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజాప్రతినిదులు అన్నారు. జీవో 49 రద్దు చేయడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# మరో ఘోర విమాన ప్రమాదం..

మన సాక్షి గొంతుక డెస్క్ బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో జరిగిన ఘోర విమానాప్రమాద ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భారత్ అండగా ఉంటుందని, అన్నివిధాలా ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. బంగ్లాదేశ్ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన శిక్షణ యుద్ధ విమానం ఢాకా సమీపంలోని పాఠశాలపై కూలిపోయిన సంగతి తెలిసిందే. టేకాఫ్ అయిన కొద్ది సేపటికే ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో పైలట్‌తోపాటు 16 మంది విద్యార్థులు, ఇద్దరు ఉపాధ్యాయులు ప్రాణాలు కోల్పోగా.. దాదాపు 100 మందికి పైగా క్షతగాత్రులయ్యారు.




# ఉపరాష్ట్రపతి రాజీనామా



మన సాక్షి గొంతుక డెస్క్ రాజ్యాంగ పదవులలో ఒకటైన ఉపరాష్ట్రపతి హోదాలో ఉన్న జగదీప్ ధన్‌ఖడ్ అర్ధాంతరంగా రాజీనామా చేశారు. ఆరోగ్య కారణాల వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన ప్రకటించారు.తన రాజీనామా లేఖను ఇప్పటికే రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపారు. ఆయన రాజీనామా అధికారిక ఆమోదం వచ్చిన తర్వాత కొత్త ఉపరాష్ట్రపతి కోసం రాజ్యాంగ ప్రక్రియ ప్రారంభం కానుంది.



Apollo HOSPITALS

21.07.2025

PRESS RELEASE

Honourable Chief Minister of Tamil Nadu Thiru M.K.Stalin had mild giddiness during his routine morning walking. He has been admitted to Apollo Hospitals, Greams Road, Chennai for evaluation of his symptoms and the necessary diagnostic tests are being done.

Dr. Anil B G
Director Medical Services



# ఆస్పత్రిలో చేరిన తమిళనాడు సీఎం

మన సాక్షి గొంతుక డెస్క్ తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ ఇవాళ (జూలై 21న) ఉదయం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మార్నింగ్ వాక్ చేస్తుండగా కల్లు తిరగడం లాంటి లక్షణాలు కనిపించడంతో..వెంటనే కుటుంబ సభ్యులు ఆయనను చెన్నైలోని అపోలో హాస్పిటల్‌కు తరలించారు.

# జోడెద్దుల మాదిరిగా సంక్షేమం



మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిని సంక్షేమాన్ని జోడెడ్ల మాదిరిగా పరుగులు పెట్టిస్తూ ప్రజా రంజక పరిపాలనను కొనసాగిస్తున్నామని డిప్యూటీ సీఎం ఆర్థిక ప్రణాళిక విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం



మన సాక్షి గొంతుక డెస్క్ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాలు నిర్వహించాలని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు నిర్ణయించారు.కోర్టు ఆదేశాల నేపథ్యంలో త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రభుత్వ నిర్వహించే అవకాశం ఉందని వార్తలు వస్తున్న నేపథ్యంలో ఈ సమావేశాలతో స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సంసిద్ధం చేయాలని పార్టీ నేతలను ఆదేశించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు తమ జిల్లాల్లోని ప్రతీ నియోజకవర్గ కేంద్రంలో ఈ సమావేశాలు నిర్వహించేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు.

# 25 నుంచి రేషన్ కార్డులు పంపిణీ





మన సాక్షి గొంతుక డెస్క్ కొత్త రేషన్ కార్డులపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. కొత్త రేషన్ కార్డులు వచ్చేస్తున్నాయ్ అని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 96 లక్షల 95 వేల 299 రేషన్ కార్డులు ఉన్నాయన్నారు.గతంలో రేషన్ షాపులపై ఆసక్తి ఉండేది కాదని.. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సన్న బియ్యం ఇస్తుండటంతో రేషన్ కార్డులకు డిమాండ్ పెరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు.రేషన్ కార్డు విలువ, రేషన్ షాపు విలువ పెరిగిందని చెప్పారు. ఈ నెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. శాసనసభ్యులు, జిల్లా ఇంచార్జ్ మంత్రులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని సీఎం రేవంత్ ఆదేశించారు. ఈ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్లు కో-ఆర్డినేట్ చేసుకోవాలన్నారు. ప్రతీ మండలంలో జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు పాల్గొనాలని సీఎం రేవంత్ చెప్పారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## టిబీజీకే. ఎస్. నాయకులు. బదిలీ
# కార్మికు నాయకులకు పట్టుకొమ్మలు

మన //సాక్షి.//గొంతుక //గోదావరిఖని// రామగుండం కార్పొరేషన్ సింగరేణి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ముఖ్యనాయకులు యజమాన్యం బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది వీరిలో ముగ్గురు ప్రముఖ నాయకులు శుక్రవారం బదిలీ ఉత్తరాలు అయ్యాయి ఇందులో. టీ బీ.జే.పీ కే.ఎస్ . వర్కింగ్ ప్రెసిడెంట్ మా దాస్ రామ్మూర్తి ఆర్జీ టూ ఏరియా నుంచి మణుగూరుకు ఇదే ఏరియా వర్క్ షాప్ లో పనిచేస్తున్న ఇల్లందు ఏరియాకు బదిలీ చేశారు ఆర్ జీవన్ ఏరియాలో పనిచేస్తున్న జాహిపాషా. మణుగూరుకు బదిలీచేస్తూరు ఆదేశాలు జారీ అయ్యాయి కాగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘంలో చురుగ్గా పాల్గొన్నారు కార్మికుల ను చైతన్యంతులు చేస్తూ ఉద్యోగాలను హఠాత్తుగా దూర ప్రాంతం బదిలీ సింగరేణి యాజమాన్యం సింగరేణి నిర్ణయం తీసుకోవడం కూల్ బెల్ట్ ఏరియా కార్మికులు ప్రజల సంబంధాలు ఉన్న వ్యక్తులు చర్చనీయంగా మారింది ఏం జరుగుతుందో సింగరేణి యాజమాన్యం వేచి చూడాలి కార్మికులు అనుకుంటున్నారు

# దండకారణ్యంలో ఆదివాసీలపై దాడులను ఆపాలి

ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలి మన //సాక్షి//గొంతుక//గోదావరిఖని// ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక బహిరంగ సభ - సన్నాహాక సమావేశంఉమ్మడి కరీంనగర్ జిల్లా కాటారం మండల కేంద్రం లో ఆదివాసీలపై దాడులకు వ్యతిరేకంగా ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక 27 జులై, 2025 ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా కాటారం మండల కేంద్రం లో నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభకు సంబందించిన సన్నాహాక సమావేశాన్ని ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసీ హక్కుల సంఘీభావ పోరాట వేదిక కన్వీనర్ ముడిమడుగుల మల్లన్న



మాట్లాడుతూఅడవులలోని కొట్లాది అటవీ, ఖనిజా సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి 1990 నుండి 2025 వరకు ఆపరేషన్ జన జాగరన్ అభియాన్, సల్వాజూడం,, గ్రీన్ హంట్,ఆపరేషన్ సమాధాన్,ఆపరేషన్ అనకొండ, చివరకు ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులను అడవులనుండి వెళ్లగొట్టే ప్రయత్నాలు కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదని, అందులో బాగాంగానే ఆరు నెలల పసి గుడ్డు మంగ్లీ సోడి మొదలు రేణుక మిడ్కో వరకు దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగిస్తున్నదని ఆరోపించారు. దీనికోసం ఆదివాసీలకు అన్ని వర్గాల ప్రజలు,దళితులు,మేధావులు, హక్కుల కార్యకర్తలు అండగా ఉండాలని కోరారు.భూమి, భుక్తి, విముక్తి, ఆత్మగౌరవం కోసం జరిగిన పోరాటంలో ఆదివాసులపై జరిగిన హత్యకాండను నిరసిస్తూ ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభను నిర్వహిస్తుంది.కావున ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, రైతులు, రైతు కూలీలు, కార్మిక, కర్షక, మహిళా, యువజన,విద్యార్థి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక నాయకులు దాముక లక్ష్మణ్, టి. రత్నకుమార్, బాలసాని రాజయ్య, గుమ్మడి కొమురయ్య , రామిళ్ల బాపు, పీక కిరణ్, ఐతా బాపు, లెనిన్, ఆదివాసీ నాయకులు సుంకరి మల్లేష్, పొలం రాజేందర్, సోదుల శంకర్, కత్తెర్ల మధునయ్య, అక్కల బాపు తదితరులు పాల్గొన్నారు

## అధ్యక్షులు ఏళ్ల బాల్రెడ్డి చేతుల మీదుగా
# సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ




ముస్తాబాద్ మన సాక్షి గుంతక ప్రతినిధి ఏర్పుల రాజు ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి చేతులమీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూలి (34,00,000) రూపాయల చెక్కులు అందజేశారు. దీని ద్వారా 68 మంది లబ్ధిపొందారులిపార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తామని చెప్పడం జరిగిందీ.నిరుపేద కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించి వారికి అండగా ఉండడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.లిపేద ప్రజలకు ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉండి ఆదుకుంటామని మాట్లాడిన నేతలుగత పది సంవత్సరాల కాలంలో ఎన్నడులేని విధముగా ప్రజా ఆరోగ్యం పై పెద్ద ఎత్తున ఖర్చు చేస్తుంది ఈ ప్రజా ప్రభుత్వం అని అన్నారు.ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజా ప్రభుత్వం పేద మధ్య తరగతి మరియు సకల జనులకు న్యాయం చేకూరుస్తుంది అని అన్నారు.లిసీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి మరియు మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపినా లబ్ధిదారులు.లిఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి మరియు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తలారి రాణి-నర్సింలు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

# గూడెం గ్రామంలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం లో భాగంగా రేవంత్ రెడ్డి సర్కార్ ఈరోజు గూడెం గ్రామంలోని ప్రజలకు 151 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగింది. లబ్ధిదారులందరికీ గ్రామంలోని వెంకటేశ్వర టెంపుల్ లోని ఫంక్షన్ హాల్ లో పంపిణీ చేయడం జరిగింది



## ఆర్ధిక సహాయం అందజేసిన
# మాజీ సర్పంచ్ రమేష్...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 21 హైదరాబాద్ పోలంపల్లి మాజీ సర్పంచ్ దర్శనాల రమేష్, ఇటీవల రోడ్డు ప్రమాదం జరిన మేడ రవీందర్ రెడ్డి కుటుంబానికి రూ”10 వేల ఆర్థిక సహాయం అందజేశారు,భీమారం మండలం కాజిపల్లి గ్రామానికి చెందిన మేడ రవీందర్ రెడ్డి గత కొన్ని నెలల క్రితం సిజన్ లో బీడీ కాంటాక్ట్ గా పనిచేస్తుండే వారు దురదృష్ట వశాత్తు రోడ్ ప్రమాదం జరిగింది అతనికి యాక్సిడెంట్ ల్లో ఒక కాలు ఒక కన్ను ప్రమాదంలో పోయయని. తెలుసుకోని వారి ఇంట్లో ఆర్థికంగా ఇబ్బంది లో ఉన్నారని హాస్పిటల్లో చాలా ఆర్థికంగా నష్టంతో కుటుంబం గడవడమేక ఇబ్బందిగా ఉన్న ఆయన పరిస్థితిని చూసి మానవత్వ దృక్పథంతో పోలంపల్లి మాజీ సర్పంచ్ దర్శనాల రమేష్ రవీందర్ రెడ్డి స్వగృహానికి వెళ్లి వారిని పరామర్శించి ఆయన సతీమణి మేడ పద్మను ధైర్యపరిచి రూ”10వేల ఆర్థిక సహాయం సోమవారం అందించారు ఈ సందర్భంగా రమేష్ కు స్థానిక నాయకులు తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల, పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు.డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ దాడి రాజబాబు జాడి రాజు దేవ మహంకాళి లు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



## మావోయిస్టు పార్టీతో కేంద్ర ప్రభుత్వం వెంటనే శాంతి
# చర్చలుజరపాలిరమేష్ముదిరాజ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 21 హైదరాబాద్ వేలాది సంవత్సరాలుగా అటవీ ప్రాంతంలో జన్మించి అక్కడనే నివాసాలు ఏర్పరచుకొని జీవిస్తున్న ఆదివాసి బిడ్డలను అడవులను రక్షిస్తున్న ఆదివాసులను నక్సలైట్ల పేరుతో కేంద్ర ప్రభుత్వం కేంద్ర మిలిటరీ బలగాలను ఉపయోగించి అమానుషంగా దహన కాండ నిర్వహించడం, అడవి పుత్రులను హననం చేయడం అమానుషమని కేంద్ర బలగాలు ఆదివాసులపై నిర్వహిస్తున్న దాడులు కాల్పులు బలప్రదర్శన ఆదివాసి రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన సి పి యు ఎస్ ఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రమేష్ విచారణ వ్యక్తం చేశారు. అటవీ సంపదను కాపాడాలని అడవులను సంరక్షించాలని బడా పారిశ్రామికవేత్తల వ్యాపారం కోసం మైనింగ్ వ్యాపారం కోసం గత కొన్ని సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం అడవి ప్రాంతాలను వారికి అమ్మడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే మనదేశంలో మన దేశ జనాభా నిష్పత్తి ప్రకారం అడవులు శాతం లేదని అడవులను రక్షించవలసిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద ఉన్నదని అన్నారు అడవులు అన్యాక్రాంతం కావడం వలన పర్యావరణం కోల్పోయి దేశ అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని రాబోయే రోజుల్లో దేశ ప్రజలందరూ అనారోగ్యానికి గురి అవుతామని ఆందోళన వ్యక్తం చేశారు. లిమావోయిస్టు పార్టీ బహిరంగంగా కాల్పులను విరమించుకొని శాంతి చర్చలకు రావడం హర్షనీయమని అన్నారు . మావోయిస్టులు, కమ్యూనిస్టులు, అన్ని రాజకీయ పార్టీ మన భారత దేశ భౌగోళిక సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన ఆలోచనతో అధ్యయనం చేయాలని, శాంతియూత, ప్రజాస్వామిక, రాజ్యాంగ సూత్రాలకు కట్టుబడి పని చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టు పార్టీ నేతలతో చర్చలు జరపాలని శాంతియుత వాతారణం కల్పించాలని సి పి యు ఎస్ ఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర సహాయకార్యాదర్శిసి. రమేష్ కమిటీ తరఫున ప్రధానమంత్రి మోడీ గారికి పత్రిక ముఖంగా విన్నవించారు.



## ఘనంగా విరించి ఫ్యామిలీ
# రెస్టారెంట్ ప్రారంభం

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ బోనకల్ మండల కేంద్రంలో జగ్గయ్యపేట రోడ్డులో గల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు ఎదురుగా నారపోగు విజయ్ (టైగర్) అంతోటి గోపి ఆధ్వర్యంలో విరించి ఫ్యామిలీ రెస్టారెంట్ను ప్రారంభించినమని తెలుపుటకు సంతోషిస్తున్నాము.మావద్ద ఇండియన్,చైనీస్, తందూరి, వెజ్ మరియు నాన్ వెజ్ రకాలు సరసమైన ధరలకు అందుబాటులో గలవు. కావున బోనకల్ మరియు పరిసర ప్రాంత ప్రజలు మమ్మల్ని ఆదరించి మా వ్యాపార అభివృద్ధికి సహకరిస్తారని ఆశిస్తున్నాము.ఈ కార్యక్రమంలో బోనకల్ మాజీ జడ్పిటిసి సభ్యులు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బానోత్ కొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి వెంకటేశ్వర్లు అన్నపాక అరుణ్,మోర్ల నరసింహారావు,అంతోటి అంజయ్య, మంద నాగరాజు, తేల్లూరి రమేష్,అంతోటి ముత్తుస్వామి,అంతోటి రవి ప్రసాద్,ముత్తారపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఫిష్ వెంకట్ మా మెంబర్ కాదు... నిర్మాత నట్టి కుమార్..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 21 హైదరాబాద్ తెలుగు నటుడు ఫిష్ వెంకట్ సినీ ఇండస్ట్రీ నుండి సహాయం అందలేదన్న కొంతమంది నటులు అభిమానుల నుండి విమర్శలు రావడంతో ఈ విమర్శలపై స్పందించిన సినీ నిర్మాత నట్టి కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫిష్ వెంకట్ ఎక్కడో దూరంగా నివసిస్తున్నాడని తాను ?3, వేల నుండి 30 వేల రూపాయలు తీసుకునే స్థాయికి ఫిష్ వెంకట్ ఎదిగారని డబ్బు వచ్చినపుడు జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన విషయం ఆయన మర్చిపోయాడని ఆయన అన్నారు. అంతేకాకుండా ఫిష్ వెంకట్ మా యూనిట్లో మెంబర్ కాదని ఆయన అందులో సభ్యత్వం కూడా తీసుకోలేదని ఆయన అన్నారు. మా యూనిట్ లో సంబంధాలు ఉంటేనే సెలబ్రిటీలు వస్తారని సహాయం చేసేందుకు ప్రత్యేకంగా ఎవరు రారని రేపు నా పరిస్థితి అయినా అంతే అని నిర్మాత నట్టి కుమార్ అన్నారు. ఉదాహరణ కు కోట శ్రీనివాసరావు చనిపోతే జనాలు సెలబ్రిటీలు తరలివచ్చారని ఆయన సీనియర్ నటుడు అంతేకాకుండా మంచి గుర్తింపు ఉన్న నటుడు కాబట్టి మా బృందం మొత్తం తరలివచ్చిందని ఆయన అన్నారు. ఇండస్ట్రీలో సభ్యత్వం తీసుకుని అందరితో కలిసి నడిస్తే అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని కొందరు విమర్శించిన మాత్రాన పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

మంగళవారం 22 జులై 2025



## సైదాబాద్ బోనాల లో పాల్గొన్న రామగుండం. ఎమ్మెల్లే ఎం ఎస్ రాజ్ ఠాకూర్

మన// సాక్షి //గొంతుక //గోదావరిఖని// హైదరాబాద్, సైదాబాద్: శ్రీ విజయ దుర్గ మాత ఆలయం – పోచమ్మ బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్యే శ్రీ ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ ఉత్సవాలను సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి బోనాల ఉత్సవాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రాంత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు మరియు సాంస్కృతిక సంప్రదాయాల పరిరక్షణకు అందరి భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు.



## దుబాయ్ బ్యాంకులోన్ మోసంలో చిక్కుకున్న గొల్లపెల్లి వాసి



ట్రావెల్ బ్యాన్తో ఆందోళన చెందుతున్న బాధితుడు..ప్రభుత్వం ఆదుకొని ఇంటికి రప్పించాలనికుటుంబ సభ్యుల వేడుకలు ఉన్న ఊరు కుటుంబాన్ని వదిలి ఉపాధి కోసం దుబాయ్ వెళ్లిన యువకుడి పేరున ఎవరో బ్యాంకు లోన్ తీసుకొని చెల్లించలేక పోవటంతో గుర్తైన జగిత్యాల జిల్లా గొల్లపెల్లి వాసి. జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం 21 జులై మన సాక్షి గొంతుక (గంగాధర మధుసూదన్) గొల్లపెల్లి మండల కేంద్రానికి చెందిన కడ మల్లేష్ గత మూడు సంవత్సరాల క్రితం ఉపాధి నిమిత్తం ఇతిహాద్ ఇంటర్నేషనల్ హాస్పిటాలిటీ కంపెనీలో లో క్లీనింగ్ సెక్షన్లో దుబాయ్ వెళ్లాడు. మూడు సంవత్సరాలు గడువు పూర్తయ్యాక నెలరోజుల సెలవు పైన స్వగ్రామానికి రావడానికి 10 ఫిబ్రవరి 2025 టికెట్ బుక్ చేసుకుని ఏర్పాట్లు చేసుకున్నాడు. ఫ్రెండ్ తో కలిసి లగేజీతో దుబాయ్ ఎయిర్ పోర్ట్ కి వచ్చి బోర్డింగ్ పాస్ వద్ద తనిఖీ పూర్తయిన అనంతరం పాస్పోర్ట్ స్కాన్ చేయగా నీ పేరున బ్యాంకు లోన్ పెండింగ్ కేసు ఉన్నదని ఇండియా వెళ్లడానికి వీలులేదని ఫోను, పాస్పోర్టు తీసుకుని రెండు రోజులపాటు జైల్లో ఉంచారని బాధితుడు తెలిపాడు. మరుసటి రోజు జబల్ అలీ పోలీస్ స్టేషన్ కు అధికారులు తీసుకువెళ్లారు. రెండు నెలలపాటు పోలీస్ స్టేషన్కు వెళ్లిన అధికారులు ఎలాంటి సమాచారం తెలుపకపోవటంతో స్వదేశానికి రావడానికి ప్రయత్నాలు చేస్తూనే తిరిగి పనిచేసే కంపెనీకి వెళ్లి పనిచేస్తున్నాడు కంపెనీ యజమాన్యానికి జరిగిన సంఘటన గురించి సమాచారం తెలిపిన వారు ఎలాంటి సపోర్ట్ చేయలేదని వాపోయాడు. గత రెండు నెల ల క్రితం పోలీస్ స్టేషన్లో నమోదైన కేసు నెంబర్తో కోర్టుకు వెళ్లగా 9900 ధరమ్స్ లోన్ ఉన్నదని చెల్లించాలని కోర్టు తెలిపిందన్నాడు 9900 వందల ధరమ్స్ తో పాటు నెలరోజుల జైలు శిక్ష ఖరారు చేసిందని తెలిపాడు. ఏలాంటి లోనూ తీసుకోలేదని గత ఐదు నెలలుగా కోర్టు, పోలీస్ స్టేషన్, పనిచేసే కంపెనీ చుట్టూ తిరిగినా ఎవరు పట్టించుకోవట్లేదని ఐదు నెలలుగా పని లేకపోవడంతో తిండికి సైతం ఇబ్బందులు పడుతున్నానని మల్లేష్ వాపోయాడు అంత సొమ్ము కట్టే పరిస్థితి తన కుటుంబానికి లేదని ఆదుకుని ఇండియాకు రప్పించాలని బాధితుడు ప్రభుత్వం వేడుకుంటున్నాడు. ఇండియాకు తీసుకురాకుంటే ఆత్మహత్య శరణ్యం మల్లేష్ కుటుంబ సభ్యులు దుబాయిలో బ్యాంకు లోన్ మోసం ఉచ్చులో చిక్కుకున్న మల్లేష్ ను రక్షించి ఇండియాకు రప్పించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. మల్లేష్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ పనిచేస్తేనే కుటుంబం గడిచే పరిస్థితి ఉందని భార్య సరిత భర్త కోసం పిల్లలు తండ్రి కోసం ఎదురుచూపు రెక్కడుతనే గాని డొక్కా ఆడని పరిస్థితి ఐదు నెలలుగా మల్లేష్ కు పని లేకపోవడం డబ్బులు పంపకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రభుత్వం స్పందించి తిరిగి మల్లేష్ ను ఇండియాకు తీసుకురావాలని తండ్రి కడే నరసయ్య,తల్లి భూమవ్వ తీవ్రదుఃఖంతో ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



## ఎలాంటి షరతులు లేకుండా నేతన్న భరోసా పథకాన్ని ఇవ్వాలి

చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకట నర్సు జులై 21 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండల కేంద్రం పద్మశాలి భవనం లో ఏర్పాటు చేసిన,సమావేశంలో జిల్లా కార్యదర్శి వెంకట నర్సు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన నేతన్న భరోసా మగ్గం నేస్తూ జియోట్యాగ్ కలిగిన ప్రతి చేనేత కార్మికునికి ఏలాంటి షరతులు లేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్క చేనేత కార్మికునికి నేతన్న భరోసాను అందించాలని,చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, దేశంలో వ్యవసాయం తరువాత అత్యంత ప్రాదాన్యత కలిగిన చేనేత పరిశ్రమ,పాలకుల నిర్లక్ష్యం కారణంగా నిర్వీర్యం అవుతుందని విమర్శించ్చారు, చేనేత కార్మికులు నేసిన బట్టల నైపుణ్యాన్ని,ప్రతిభను దేశ, విదేశీయులు కొనియాడుతున్నా,వారి జీవన స్థితిగతులను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, ఎన్నికల ముందు కాంగ్రెస్,చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేసి,కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు, చేనేత పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి కార్మికులకు పనికల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని,ప్రభుత్వం ప్రకటించిన నేతన్న భరోసా, చేనేత రుణమాఫి,ఏలాంటి షరతులు లేకుండా వెంటనే అమలు చేసి, జియోట్యాగ్ కలిగిన ప్రతి చేనేత కార్మికునికి అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో రచ్చ గోవర్ధన్,వంగరి బుచ్చిరాములు,రచ్చ రమేష్,గుర్రం నర్సింహా, ఎలగందుల శ్రీనివాస్, నల్ల నర్సయ్య, దయానందం తదితరులు పాల్గొన్నారు,

## మాల మహానాడు నాగార్జునసాగర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా మర్రి వెంకన్న

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:



నియామక పత్రాన్ని అందించిన మాల మహానాడు నల్లగొండ జిల్లా అధ్యక్షుడు లకుమాల మధుబాబు.... మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య ఆదేశాల మేరకు మాల మహానాడు నాగార్జునసాగర్ నియోజకవర్గ హాలియా గెస్ట్ హౌస్ లో నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జంగాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాల మహానాడు నల్గొండ జిల్లా అధ్యక్షులు మధు బాబు హాజరై గుర్రంపోడు మండలం పాల్వాయి గ్రామానికి చెందిన మర్రి వెంకటేష్ ని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా నియమించి నియమక పత్రం అందజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శులు జంగాల భిక్షం, సామ వెంకట్ రాములు మాల మహానాడు రాష్ట నాయకులు తిరుగమల్ల షాలెమ్ రాజు మహిళా రాష్ట్ర కార్యదర్శి సుమలత నల్లగొండ జిల్లా మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ రాయల నాగమణి,సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బాలమ్మ, నల్లగొండ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు రాయల మౌనిక,జిల్లా కార్యదర్శి శ్రీలత,సూర్యాపేట జిల్లా మహిళా కార్యదర్శి అరుణ, హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షురాలు నాగేంద్ర,నాగార్జునసాగర్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ రూవ వెంకటేశ్వర్లు,నియోజకవర్గ ఉపాధ్యక్షులు మర్రి వెంకటయ్య, పెద్దవూర మండల అధ్యక్షుడు మద్దూరి శ్రీనివాస్,గుర్రంపోడు మండల అధ్యక్షుడు సల్వాది ప్రభాకర్, గుర్రంపొడు ప్రధాన కార్యదర్శి గోగు జగన్,గుర్రంపూడ్ మండల యూత్ అధ్యక్షులు సల్వాది రజినీకాంత్ ,పెదవురా మండల మహిళా అధ్యక్షురాలు శారద, మహిళ నాయకురాలు సంధ్య, గంటల బిక్షం, వినయ్, కాష్మోల రమేష్ గోగు నగేష్, వెంకన్న శ్రీనివాస్,విష్ణు, మల్లయ్య, కొలుకులపల్లి కొండల్, నారిమల్ల యాదగిరి, భూతం శివ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## మేకల గణేష్ కుటుంబానికి ముదిరాజ్ సంఘం ఆదరణ

ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి,25 వేల ఆర్థిక సాయం శంషాబాద్, జూలై 21 (మన సాక్షి గొంతుక ప్రతినిధి): జూన్ నెలలో ప్రమాదవశాత్తు కిందపడిన మేకల గణేష్ తలకు తీవ్ర గాయమై ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ జూలై 11న తుదిశ్వాస విడిచారు. ఈ విషాద సంఘటన నేపథ్యంలో గణేష్ కుటుంబాన్ని పరామర్శించిన శంషాబాద్ టౌన్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం మానవతా దృక్పథంతో స్పందించింది.కుటుంబాన్ని మానసికంగా ఆదరిస్తూ, ఆర్థికంగా 25,000రూపాయలు సహాయం అందజేసింది. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ గణేష్ మరణం మాకు తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది. వారి కుటుంబం కష్టాల్లో ఉందని తెలిసి, సంఘం తరఫున ఈ సహాయం చేశాం. మేము ఒక్కరికి కాదు, సమాజానికి తోడు కావాలన్నదే మా లక్ష్యం. ఇది ముదిరాజ్ సంఘం సామాజిక బాధ్యతగా భావిస్తున్నాం.గణేష్ భార్య కన్నీటి గళంతో స్పందిస్తూ..నా భర్తను కోల్పోయిన వేదన ఎవరితోనూ పంచుకోలేను. ఈ సమయంలో ముదిరాజ్ సంఘం అండగా ఉండటం మాకు ఎంతో ధైర్యాన్ని, ఆశను ఇచ్చింది. సహాయం అందించిన ప్రతి ఒక్కరికి మా కుటుంబం కృతజ్ఞతలు తెలియజేస్తోంది.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామస్థులు, బంధువులు పాల్గొన్నారు. సంఘం చూపిన మానవతా సేవలను స్థానికులు ప్రశంసించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో వ్యవసాయ రంగానికి పెద్దపీట ఎమ్మెల్యే కడియం శ్రీహరి




స్టేషన్ ఘన్పూర్, జూలై 21, (మన సాక్షి గొంతుక) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసి రైతులను రాజును చేస్తున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నియోజకవర్గంలో దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు సాగునీరు అందిందించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న ధర్మసాగర్, స్టేషన్ ఘన్పూర్, మల్లన్న గండి, అశ్వరావుపల్లి రిజర్వాయర్లలో నీటి నిలువలు పెంచే ప్రయత్నం చేస్తున్నామని వెల్లడించారు. జూలై 23న అన్ని రిజర్వాయర్ల నుండి నీటిని విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ధర్మసాగర్ సౌత్ కెనాల్, మల్లన్న గండి, మల్లన్న గండి కుడి, ఎడమ కాలువలు, ఘన్పూర్ నవాబ్ పేట మెయిన్ కెనాల్, అశ్వారావుపల్లి రైట్ మెయిన్ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం రిజర్వాయర్లలో నీటి నిలువల కారణంగా నిరంతరాయంగా నీటి విడుదల సాధ్యం కాదని తెలిపారు. రైతులు నాట్లు వేసేందుకు ప్రస్తుతం 10రోజుల పాటు నీటి విడుదల జరుగుతుందని అన్నారు. ఆన్ ఆఫ్ పద్దతిలో నీటి విడుదలకు రైతులు సహకరించాలని, కాలువల ద్వారా వచ్చే సాగు నీటిని రైతులు సద్వినియోగం చెసుకోవాలని కోరారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి, బీజేపీ పార్టీకి బిసిలపైన ప్రేమ ఉంటే వెంటనే బిసి బిల్లుకు మద్దతు తెలపాలని డిమాండ్ చేశారు. అది చేతకాక బిసిలపై కపట ప్రేమ చూపిస్తూ ప్రభుత్వాన్ని తప్పు పట్టడం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన ఆధారంగా 42శాతం రిజర్వేషన్ బిసిలకు అందించాలని శాసన సభలో ఆమెదించి కేంద్ర ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. బిసి రిజర్వేషన్ల పైన రాష్ట్ర ప్రభుత్వం 100శాతం చిత్తశుద్ధితో ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, చింతకుంట్ల నరేందర్ రెడ్డి, భూర్ల శంకర్, పోగుల సారంగపాణి, వెంకటేశ్వర్ రెడ్డి, గట్టు రమేష్ గౌడ్, లింగాజి, శ్రీరాములు, ఆరేల్లి అశోక్ గౌడ్, భూర్ల రాజు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# పసుపులేటి వినోద్ సేవలు ఆనందనీయం...



నేడే వినోద్ జన్మదిన వేడుకలు.. మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 21 హైదరాబాద్ కీర్తిశేషులు మాజీ మంత్రి పసుపులేటి బ్రహ్మయ్య వారసుడు పసుపులేటి వినోద్ కుమార్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని ప్రజలకు సేవ చేయాలని రాజంపేట యువత కోరుకుంటుంది. అన్నా అని పిలిస్తే నేనున్నా అంటూ అనేక సేవా కార్యక్రమాలలో స్వచ్ఛందంగా పాల్గొంటూ పేదలకు ఎటువంటి ఆపద వచ్చిన నేనున్నా అంటూ సహాయం చేస్తూ పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న వినోద్ కుమార్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తే పేదవాడి కళ సహకారం అవుతుందని వారు కోరుకుంటున్నారు.చిరు ప్రాయంలోనే సేవ చేయాలనే సంకల్ప బలం ఆయనకి జీవితంలో ముందడుగు అయినది. అదే త్యాగ సేవా హృదయంతో ఆనాదలకు దీనులకు దిక్కులేని వారికి వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి అబగ్యులకి కళ్ళు లేని వారికీ ఇంకా ఎందరో అటువంటి దుర్భర జీవితం అనుభవిస్తున్న వారికీ అన్ని తానే కొడుకుగా తమ్ముడిగా తన సొంత ఖర్చులతో సహాయం చేస్తున్న మరియు పేదవారు ఎవరైనా హాస్పిటల్ నందు ఉన్న కూడా వారి వైద్యానికి వారి మందుల ఖర్చులకు తన వంతు సహాయంగా ఎంతోమంది నిరుపేదలకు అండగా నిలబడుతున్న పసుపులేటి వినోద్ కుమార్ ప్రత్యక్ష రాజకీయాలకు వచ్చి పసుపులేటి బ్రహ్మయ్య అలనాడు చేసిన సేవలు తన సేవగా చేసి ప్రజల మన్ననలు పొందాలని రాజంపేట యువత కోరుకుంటుంది.ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రెండు రాష్ట్రాలలో ఒక ప్రజా సేవకుడిగా నిలిచిన వ్యక్తి పసుపులేటి వినోద్ పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పసుపులేటి వినోద్ గత ఆరు సంవత్సరాలుగా నిరంతరం ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రెండు రాష్ట్రాలలో నిరుపేద కుటుంబాలకి నిత్యవసర సరుకులు ఇస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నాడు పేద ప్రజలకి ఒక అన్నగా ఒక తమ్ముడిగా నిలుస్తున్నాడు ఇంకా వివరాల్లోకి వెళితే రోడ్డుమీద ఎంతోమంది ఆకలితో ఉంటారు వారికి కడుపునిండా అన్నం పెట్టడం వారిని సంతోష పెట్టడం వినోద్ చాలా సంతోషం అని అంటాడు అనాధా ఆశ్రమాలలో నిరాశ్రయులకు అనాధలకు ప్రతి నెల ఏదో ఒక కార్యక్రమం చేస్తూ అనాధలకి కడుపునిండా అన్నం పెడుతూ ఉంటాడు అంతేకాకుండా పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్ తరపున చాలామందికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు తన దగ్గరికి ఎవరు సహాయం వచ్చినా లేదు అనకుండా తనకున్న దాంట్లోనే పదిమందికి పంచి పెడతాడు ఆలు పెరగని తమ విలువైన సేవలు అందిస్తున్న పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పసుపులేటి వినోద్ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతూ ముందుకు పోవడం గమనార్హం.



# పాత్రికేయుడి పై దాడి పిరికిపంద చర్య

ఖాజా భాష వాహనంపై దాడిని ఖండించిన బీసీ మహాసభ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ షాద్‌నగర్, జూలై 21 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):షాద్‌నగర్‌కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఖాజా భాష వాహనంపై గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి సమయంలో దాడికి తెగబడ్డారు. ఆయన ఇంటి వద్ద నిలిపిన కారు అద్దాలను పగలగొట్టి పారిపోయిన ఘటనపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఈ దాడిని తెలంగాణ బీసీ మహాసభ తీవ్రంగా ఖండించింది.జర్నలిజం అనేది ప్రజా సమస్యల్ని ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లే వేదికగా ఉండే వ్యవస్థ అని వ్యాఖ్యానించిన బీసీ మహాసభ నేతలు "నిష్పక్షపాతంగా సేవ చేసే పాత్రికేయులపై దాడి చేయడం అనేది పిరికితనానికి నిదర్శనం. ఇది పత్రికా స్వాతంత్ర్యంపై కాలుమేతే చర్య. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం. బాధ్యులపై ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి" అంటూ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్,కార్మిక విభాగ రాష్ట్ర అధ్యక్షుడు కే. కృష్ణాజీ,రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు క్యాసెట్ శ్రీనివాస్,యువత విభాగం జిల్లా అధ్యక్షుడు ఏవీఎం శ్రీధర్ వర్మ, ఉపాధ్యక్షుడు మంగ అశోక్ తదితరులు ఖాజా భాషను పరామర్శించి మద్దతు తెలిపారు.పత్రికలపై దాడులు సమాజానికి మేలు చేయవు. ప్రజా హితం కోసం పనిచేసే పాత్రికేయుల పట్ల భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది" అని మహాసభ స్పష్టం చేసింది.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు సిరిసిల్లనియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి గారుబిఈరోజు ముస్తాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మరియు సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కె.కె మహేందర్ రెడ్డి , గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబి తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం ఆధ్వర్యంలో మట్ట రాజేశ్వర్ రెడ్డి మహిళలల సాధికారత,వారి అభివృదే లక్ష్యంగా పుట్టిన గడ్డ పై మమకారంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారుబిలి వారు వారి మిత్రులతో కలిసి వ్యవసాయ రంగంలో కావచ్చు ఇంకా ఇతర సేవా కార్యక్రమాలు చేపడుతూ ఈరోజు మీకు కుట్టు మిషన్ లు మీరు సద్వినియోగం చేసుకొని కోరుకుంటున్నాం అన్నారుబిఅదేవిధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కూడా మహిళా ఆర్థికంగా వృద్ధి చెందితే ఇల్లు వృద్ధి చెందుతుంది అలాగే గ్రామం వృద్ధి చెందుతుంది అనే నానుడితో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తుంది అన్నారుబిఅందులో భాగంగానే ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కలిగించింది మరియు వడ్డీ లేని రుణాలను అందించింది, అలాగే మహిళలకు పెట్రోల్ బంకులు రైస్ మిల్లను కూడా ఇస్తుంది త్వరలోనే ముస్తాబాద్ మండల కేంద్రంలో మహిళా సంఘాలకు ఒక రైస్ మిల్ ను కూడా ఇస్తున్నాము అన్నారుబికలెక్టర్ మహిళలకు ఈ జిల్లాలో అన్ని వడ్ల కొనుగోలు కేంద్రాలను అప్పగిస్తే కొందరు అది చూసి ఓర్వలేక అవహేళన చేశారు కానీ మహిళా మణులు అవేమీ పట్టించుకోకుండా ఆఖరి గింజ వరకు ఏ ఆటంకం లేకుండా వడ్ల కొనుగోలు పూర్తి చేసి సిరిసిల్ల జిల్లాను రాష్ట్రంలోనే అందరూ మెచ్చుకునేలా చేశారు అన్నారుబిలిఅదేవిధంగా రేషన్ కార్డులు గత ప్రభుత్వం 10 సంవత్సరాలు గడిచిన ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేని అసమర్ధ పాలన సాగించింది , కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాలలోనే రేషన్ కార్డుల అప్లికేషన్ ను నిరంతర ప్రక్రియ గా కొనసాగిస్తూ దాదాపు 5 లక్షల పైచిలుకు రేషన్ కార్డులు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారుబిలి ఇలా ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ అభివృద్ధి మరియు సంక్షేమాలను జోడెద్దులుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నడిపిస్తు%శీ%టే అది చూసి ఓర్వలేక సోషల్ మీడియాలో బయట అడ్డగోలుగా మాట్లాడుతున్నారు అన్నారుబిమహిళలందరూ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలబడ్డారు, వీధి కుక్కలు ఎన్ని మొరిగిన ప్రజా ప్రభుత్వాన్నీ మరో 10 ఏళ్ల పాటు ఆశీర్వదించే బాధ్యత మా ఆడబిడ్డలు తీసుకున్నారు అన్నారుబిలిఈ కార్యక్రమంలో తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షులు మట్ట రాజేశ్వర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు టెక్స్టైల్ అధికారులు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# తహసిల్దార్‌కార్యాలయంపనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు ముస్తాబాద్ మండల కేంద్రంలో నిర్మాణ దశలో ఉన్న తహశీల్దార్ కార్యాలయ పనులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మరియు కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి పరిశీలించారు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ప్రజా పంపిణీ రేషన్ డీలర్ పరేషాన్ఆగిపోయిన

# కమిషన్ స్పందించని ప్రభుత్వం

మన//సాక్షి //గొంతుక //గోదావరిఖని//తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డ్ రేషన్ డీలర్లకు ఇచ్చిన మాట తప్పి రేషన్ డీలర్లకు రావాల్సిన కమిషన్ ఇబ్బంది అవుతుంది ఎన్నిసార్ల చెప్పిన రేషన్ డీలర్లను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీఅధికారంలో వచ్చినప్పటి నుండి డీలర్లకు అండగా ఉంటామని చెప్పి ఎలక్షన్ల ముందు మీరు మా పార్టీకి సపోర్ట్ చేయండి మీకు క్వింటాల్కు 300 రూపాయలు తప్పకుండా ఇస్తామని గౌరవేతనం ఇస్తామని 5000 మా మేనిఫెస్టో పెడుతున్నాము మీకు మేము భరోసా ఇస్తున్నాము నమ్మండి మేము మీ కష్టసుఖాల అన్ని తెలుసు మా ప్రభుత్వం రాంగనే మీకు మేము ఇచ్చిన మాట వాగ్దానం చేసిన మాట తప్పకుండా నెరవేరుస్తామని పెద్దపెద్ద ఉపముఖ్యమంత్రులు ముఖ్యమంత్రులు మంత్రివర్యులు నియోజవర్గ శాసనసభ్యులు ఎన్నో రేషన్ డీలర్లకు చెప్పి ఆశ చెప్పినారు చూయించినారు రేషన్ డీలర్లు చాలా రోజుల నుంచి మా పరిస్థితులు చాలా ఇబ్బందిగా ఉన్నాయి మా కుటుంబాలను మేము పోషించుకోవాలంటే చాలా కష్టమవుతుంది అప్పులు చేసి రేషన్ డీలర్ల కిరాయి కడుతున్నాము పిల్లల చదువుకు మేము చిన్నచిన్న లోన్లు ఎత్తుకొని చాలా ఇబ్బంది పడుతున్నాము మా కమిషన్లు మూడు నెలలకు ఒకసారి కూడా వస్తలేవు ఎన్నిసార్లు సరఫరాల శాఖ మంత్రిని రాష్ట్ర నాయకుకలిసి మా డీలర్ల పరిస్థితి వివరించి చెప్పి చాలాసార్లు వినతి పత్రాలు ఇచ్చిన ప్రయోజనం లేదు ఇప్పటికైనా రేషన్ డీలర్ల పట్ల ప్రభుత్వం స్పందించి వారి సమస్యను వెంటనే పరిష్కరించి వర్తకు న్యాయం చేసి ప్రభుత్వానికి ప్రజల మధ్య రేషన్ డీలర్లు నడుపుతున్న వారికి ప్రభుత్వం ఆదుకోవాలి వారి పరిస్థితి అదోకారంగా మారుతుంది అటు చెప్పలేక ఇటు చేయలేక అప్పులు చేసి ఇబ్బందులు గురవుతున్నారు. ఏ మంత్రివర్యులు కూడా రేషన్ డీలర్ల సమస్య పట్టినట్లు వ్యవహరిస్తున్నారని తెలంగాణలో 17వేల చిల్లర డీలర్లు అనుకుంటున్నారు ఎలక్షన్ వచ్చినప్పుడు మాత్రం రేషన్ డీలర్లు గుర్తుకొచ్చి మీకు మేము అన్ని విధాల ఆదుకుంటామని చెప్పి ఇప్పుడు ఏ ఒక్కరు కూడా రేషన్ సమస్యను పరిష్కరిస్తలేరు రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వము కలిసి మూడు నెలల బియ్యం ఒకే నెల రేషన్ డీలర్లు పంపిణీ చేసిన ఘనత ప్రభుత్వం గుర్తించి వారికి తగిన పట్ల న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు రేషన్ డీలర్లు మూడు నెలల పంపిణీ విషయంలో ఎంతో ఇబ్బంది పడి రేషన్ డీలర్లు రేషన్ కార్డు హెూల్డర్లకు ఇబ్బంది కాకుండా ప్రజా పంపిణీ సాఫీగా జరిపించి కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వానికి మెచ్చేలా ప్రజల మెచ్చేలా రేషన్ డీలర్లు వివరించారు కానీ వారికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం మొండిచేయి చూపెడుతుంది అని రేషన్ డీలర్ల కుటుంబాలు బాధపడుతున్నాయి కానీ ఒక్కసారి ప్రభుత్వం ఆలోచించి వారి కమిషన్ వెంటనే రిలీజ్ చేసి వారిని ఆదుకోవాలి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం క్వింటాలకు 300 కమిషన్ ఇచ్చి ఆదుకోవాలి గౌరవ వేతనం5000 ఇచ్చి వెంటనే మాట నిలబెట్టుకోవాలని తెలంగాణరేషన్ డీలర్లు భుత్వానికి ప్రాదేపడుతున్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి తగు న్యాయం చేయాలని వారు కోరుకుంటున్నారు




# మహిళా రిజర్వేషన్ బిల్లు ర్యాలీలో పాల్గొన్న

రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి బీమ్ భరత్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం జాతీయ మహిళా కాంగ్రెస్ నాయకులు అల్కలాంబ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో జరిగిన భారీ నిరసన ర్యాలీలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు, రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ హాజరయ్యారు. మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే ఆమోదించాలని కేంద్రాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా శ్రీజ్యోతి మాట్లాడుతూ అణచి వేత ధోరణితో జాతీయ మహిళా కాంగ్రెస్ నాయకులను బేషరతుగా విడుదల చెయ్యాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని నిరసన తెలిపారు. ర్యాలీని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి శ్రీజ్యోతి భీమ్ భరత్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఇన్చార్జి కమలాక్షి, జిల్లా ఇన్చార్జి లక్ష్మమ్మ, చంద్రిక, రమాదేవి, శాంతమ్మ, జయ, కవిత, పార్వతి, సంధ్య, వివిధ జిల్లాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 22 జులై 2025

## బోనాల సందర్భంగా మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న
# బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు



హైదరాబాద్, జూలై 21 (మన సాక్షి గొంతుక):తెలంగాణ ఆధ్యాత్మిక సాంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బోనాల పర్వదినాన్ని పురస్కరించుకుని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్ తన బృందంతో కలిసి పాతబస్తీలోని ధర్బరు మైసమ్మ ఆలయాన్ని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.ఆలయ ప్రాంగణంలో విధివిధాలుగా ప్రత్యేక పూజలు నిర్వహించగా, దేవాలయ కమిటీ వారు మహేందర్‌ను శాలువాతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో బోనాలు ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్న పండుగ. ఇది ప్రజల భక్తిని, సమైక్యతను ప్రతిబింబిస్తుంది. అమ్మవారి కృపతో రాష్ట్ర ప్రజలకు శాంతి, సౌభాగ్యం చేకూరాలని ఆకాంక్షిస్తున్నాను," అని తెలిపారు.తరువాత ఆయన భాగ్యనగర్ సబ్జిమండిలో నిర్వహించిన ఏనుగు పై ఘటం ఊరేగింపులో పాల్గొన్నారు.ఈ ఊరేగింపు భారీ భక్తజన సమూహంతో ఘనంగా సాగింది. మహిళలు, యువత, చిన్నారులు పెద్దఎత్తున పాల్గొని బోనాల ఉత్సాహాన్ని ఉగ్రూతలూగించారు. మహేందర్ ప్రజలతో కలిసి నడిచి అమ్మవారికి నమస్కరించి ఆశీస్సులు పొందారు.



## ఆషాడ మాసం సందర్భంగా శివునికి రుద్రాభిషేకం చేసిన- అర్చకులు మాణిక్యం కుమార్

మన//సాక్షి//గొంతుక//గోదావరిఖని// అంతర్గాం మండలం రాయదండి గ్రామం లోని శ్రీ స్వయంభు చిలుకల రామేశ్వర స్వామి దేవుని ఆలయంలో ఆషాడ మాసం చివరి సోమవారం సందర్భంగా శివునికి రుద్రాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాణిక్యం కుమార్ మాట్లాడుతూ ఆషాడ మాసం ఏకాదశి చివరి సోమవారం సందర్భంగా శివునికి గ్రామంలోని భక్తులచే అమావాస్య రుద్రాభిషేకం చేయడం జరిగింది. అనంతరం 51 వేల బిల్వపత్రాలతో దిల్వార్చన కార్యక్రమం నిర్వహించి పూజకు వచ్చినటువంటి భక్తులచే ప్రత్యేక పూజలు నిర్వహించి వచ్చినటువంటి భక్తులకు మహారథి, తీర్థ ప్రసాద వితరణ చేయడం జరిగిందని అర్చకులు మాణిక్యం కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని భక్తులు, కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాలనీలోకి వర్షపు మురుగునీరు



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం 21 జులై మన సాక్షి గొంతుక (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండలం లో సోమవారం మధ్యాహ్నం ఒక్కసారిగా కురిసిన భారీ వర్షంకి రోడ్డు పూర్తిగా ముంచేసింది ఏకధాటిగా కురిసిన ఈ వానకు అంబేద్కర్ నగర్ కాలనీలోని వరద నీరు రావడతో లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారాయి. ఒకే చోట మూడు డ్రైనేజీలు కలిసే ప్రాంతంలో కల్వర్టులో నీరు సరిగ్గా వెళ్లకపోవడంతో కాలనీలోని కొన్ని ఇళ్లల్లోకి మురుగు నీరు చేరగా కాలనీవాసులు ఆ కల్వర్టు తొలగించాలని అధికారులకు పలుమార్లు విన్నవించుకున్న పట్టించుకున్న నాధుడే కరువయ్యాడు, ఇలా వర్షం కురిసిన ప్రతిసారి మా ఇండ్ల ముందుకు మురుగునీరు చేరి దోమలతో అనారోగ్య పాలయితున్నామని కాలనీవాసులు వాపోతున్నారు.

## భక్తిశ్రద్ధలతో ఆషాఢమాస బోనాలు,శాకాంబరీ పూజ



మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జులై 21.మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ (ఆర్కె 3) శ్రీ కనకదుర్గా దేవి అమ్మవారికి సోమవారం పూజారి కటకం కుమారస్వామిచే శాకాంబరీ ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు పెద్దఎత్తున బోనమెత్తుకొని ఊరేగింపుగా బయలుదేరి అమ్మవారికి నైవేద్యాలను సమర్పించుకున్నారు.అనంతరం ఆలయ కమిటి ఆధ్వర్యంలో ప్రత్యేక అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో భక్తులు,వ్యాపారులు,మహిళలు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

# ఇందిరమ్మ ప్రభుత్వంలో రేషన్ కార్డులు పంపిణీ





మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్‌బోనకల్లు మండల కేంద్రంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడారు.రేషన్ కార్డు అంటేనే ఆహార భద్రత అని అత్యంత పేదలతో పాటు,ఆర్థికంగా వెనుకబడిన మధ్యతరగతి వర్గాలకు కూడా ఇందిరమ్మ ప్రభుత్వంలో రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని తెలిపారు.రాష్ట్రంలో 1.15 లక్షల కుటుంబాలు ఉండగా 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇవ్వడమే కాదు,సన్న బియ్యం కూడా ప్రజా ప్రభుత్వంలో పంపిణీ జరుగుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు.కుటుంబంలోని ఒక్కో వ్యక్తికి నెలకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం భారతదేశ చరిత్రలో నే ఒక రికార్డు అని అన్నారు.లబ్ధిదారుల సంఖ్య రీత్యా చూసినా,సన్న బియ్యం వారీగా చూసిన ఈ దేశంలో ఆహార భద్రత విషయంలో తెలంగాణ రాష్ట్రం ఒక రోల్ మోడల్ గా నిలిచిందని తెలిపారు. కొత్తగా పెళ్లి అయిన వాళ్ళు గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు పేరు నమోదు,కుటుంబ సభ్యుల పేర్లు చేర్పులు,మార్పుల కోసం గత పది సంవత్సరాలు కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూసిన ఫలితం కనిపించలేదని తెలిపారు. ఒక మధిర నియోజకవర్గంలోనే కొత్తగా 13,767 మంది లబ్ధిదారులకు ఒకేరోజు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం సంతోషించదగిన అంశం అన్నారు.రేషన్ కార్డులో జారీ అనేది ఉమ్మడి రాష్ట్రంలో నిరంతర ప్రక్రియ కాగా ప్రతి సంవత్సరాలు పరిపాలించిన వారు ఈ విషయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని తెలిపారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలు పెట్టామని తెలిపారు.200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుండగా ఈ పథకం కింద రాష్ట్రంలోని 51 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద పది లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు అందుబాటులోకి వచ్చిందని వివరించారు. ఇటీవలే తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతులకు రైతుబంధు పథకం ద్వారా పెట్టుబడి సాయం కింద రైతుల ఖాతాల్లో జమ చేశాం అని అన్నారు.అధికారంలోకి వచ్చిన మూడు నెలల వ్యవధిలోనే రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ కింద 21 వేల కోట్లు రైతుల పక్షాన బ్యాంకులకు చెల్లించామని వివరించారు.కేవలం సంక్షేమ కార్యక్రమాలే కాదు పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు జోడేట్ల మాదిరిగా పరుగులు పెడుతున్నాయని తెలిపారు.రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి ఆర్ అండ్ బి శాఖ ద్వారా 20వేల కోట్లతో పనులు చేపట్టామని,విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ అందుబాటులోకి తీసుకువస్తున్నామని వివరించారు.

## నిరుపేదలకు వైద్య సేవలను అందించడమే లక్ష్యం




మన సాక్షి గొంతిక గద్వాల జిల్లా ప్రతిని ధి జులై 21 విజయ భాస్కర్‌తుమ్మలచెరువు గ్రామంలో ఉచిత వైద్య సేవలు గట్టు మండలం పెంచికలపాడు గ్రామం మరియు తుమ్మలచెరువు గ్రామంలో హెల్త్ చెకప్ చేయడం జరిగింది, అలాగే బిపి మరియు షుగర్ టెస్ట్ లు నిర్వహించి వారికి మెడిసిన్ ఇవ్వడం జరిగింది డాక్టర్ మురళి మాట్లాడుతూ మురళి పేషెంట్లు ఆరోగ్య సమస్యలు తెలుసుకుని తగిన మందులు చికిత్సలు అలాగే ఆరోగ్య సమస్య ఉంటే కచ్చితంగా వైద్యుల సలహాలు తీసుకోవాలని కోరారు అలాగే ఆహారపు అలవాటు జీవనశైలిలో మార్పులు మొదలైనవి వాటిని మార్చుకోవాలని కోరారు ప్రతిరోజు వీలైనంత ఎక్కువ గా షుగర్ పేషెంట్లకు రొట్టెలు తినాలని సూచించారు వైద్యులు ఆరోగ్య సమస్యలకు సరైన శిక్ష సూచిస్తారు కాబట్టి వారి సలహాలను కచ్చితంగా పాటించాలని అప్పుడే ఆరోగ్యకరమైన జీవనశలిని గడపవచ్చని అన్నారు కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ రాగిణి మేడం ఫార్మసిస్ట్ జిలాని గారు, %జూ% హాలీం పాష, ఆశ వర్కర్లు శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు



## ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి:రామకృష్ణాపూర్, జూలై 21. మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆర్. కిరణ్ రాజ్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు వార్డులను సందర్శించి పేషెంట్లకు సరైన చికిత్సలు అందుతున్నాయా లేవా అని ఆరా తీశారు. అలాగే ఎమర్జెన్సీ వార్డు, సెంట్రల్ ఫార్మసీ, కిచెన్లను తనిఖీ చేసి పలు సూచనలను చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేషంట్లను మర్యాదపూర్వకంగా రిసీవ్ చేసుకోవాలని అలాగే డ్యూటీ విషయంలో క్రమశిక్షణతో నిర్వహించాలని సంస్థకు మంచిపేరుతీసుకురావాలంటే అది క్రమశిక్షణతో కూడిన విధి నిర్వహణతోనే సాధ్యమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమము లో డి.వై.సీ.ఎం.వో ప్రసన్న కుమార్, సీనియర్ పి.ఓ ఎండి మదర్ సాహెబ్, మ్యాట్రాన్ విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులు... పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి...



మన సాక్షి గొంతుక/తొర్రూరు జూలై 21.ప్రజా ప్రభుత్వంలోనే రేషన్ కార్డుల కల నెరవేరిందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న కొత్త రేషన్ కార్డులను సోమవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు పేదల పట్ల తీవ్ర అన్యాయం చేశారని,10 సంవత్సరాల కాలం అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పేదల కష్టాలను అర్థం చేసుకొని వారి సమస్యల పరిష్కారానికి నడుం బిగించిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆశీర్వాదంతో పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, డిటి నర్సయ్య, ఏఎంసీ డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, మహిళా బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, కాంగ్రెస్ నాయకులు తండ రవి, వెన్నెం సోమిరెడ్డి, నాగిరెడ్డి, ఇమ్మడి శ్రీనివాస్, నలమాస మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై జగదీశ్



తిరుమలాయపాలెం.మన సాక్షి గొంతుక:ఆకాలంగా కురుస్తున్న వర్షాలపట్ల తిరుమలాయపాలెం మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సోమవారం ఎస్సై కూచిపుడి జగదీశ్ అన్నారు.వాతావరణ శాఖ సూచనల ప్రకారం.. మరో మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని తెలిపారు.కావున మండలంలోని లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే వారితోపాటు,చెరువులు, కుంటలకు సమీపంలో నివాసం ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై జగదీశ్ కోరారు.ఈ సమయంలో ఎవరుకుడా చేపలకు వేటకు వెళ్లకూడదని,ఇనుప విద్యుత్ స్తంభాలు తాకరాదని,గృహం విద్యుత్ వినియోగంలో జాగ్రత్తల అవసరమని సూచించారు.ఎక్కడైనా వాగులు, కాలువలు పొంగి పొర్లిన,ఏవైనా ప్రమాదాలు సంభవించిన వెంటనే సెల్: 87126 59136-8712659137 నెంబర్ల ద్వారా సమాచారం తెలపాలని కోరారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# దాశరథి శత జయంతి ఉత్సవాలు ప్రభుత్వం విస్మరించడం శోచనీయం...

## సామాజిక రచయితల సంఘం నాయకులు ఇమ్మడి రాంబాబు...



మన సాక్షి గొంతుక/తొర్రూరు జులై 21.దాశరధి శత జయంతి ఉత్సవాలు ప్రభుత్వం విస్మరించడం శోచనీయం అని తెలంగాణ సామాజిక రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి రాంబాబు అన్నారు.తెలంగాణ సాధనలో అందరూ మహానుభావులు తమదైన రీతిలో పోరాటాలు చేశారు. తెలంగాణ జనుల గుండెల్లో నిలిచిన పోరాట యోధులు చాకలి ఐలమ్మ, షేక్ బందగి, లాంటివారు ఎందరో వ్యతిరేకంగా పోరాడి తమ ప్రాణాలు త్యాగం చేశారు. ఆనాడే తెలంగాణ నా కోటి రతనాల వీణ అంటూ జైలు గోడలపై తమ కవితలను బొగ్గుతో రాసి , తమ రచనల ద్వారా ఉద్యమాలకు ఊపిరి పూసిన మహాకవి దాశరధి కృష్ణమాచార్యులు .వీరు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నూతనంగా ఏర్పడిన మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు గ్రామంలో జన్మించారు. నేటికీ దాశరధి కృష్ణమాచార్యులు జన్మించి శతవసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, జిల్లాలోని రాష్ట్రంలోని కవులు రచయితలు సంతోషపడేలా ప్రభుత్వాలు అదేవిధంగా వారి శత జయంతి ఉత్సవాలను నిర్వహించాల్సి ఉండగా, ఎలాంటి స్పందన లేకపోవడం పట్ల కవులు రచయితలు ఎంతో నిరుత్సాహానికి గురవుతున్నారు. కాగా గత సంవత్సరం శతజయంతి ఉత్సవాలు ఏడాది పొడుగునా నిర్వాహిస్తామని మహబూబా బాద్ జిల్లా కేంద్రంలో గత సంవత్సరం ఇదే రోజున శత జయంతి ఉత్సవాలను అట్టహాసంగా ప్రారంభించారు. సమావేశంలో పాల్గొన్న అతిథులు ఎన్నో హామీలు ఇచ్చారు .కానీ ఏడాది పొడుగునా కూడా ఏ ఒక్కనాడు కూడా ఎలాంటి కార్యక్రమం చేపట్టకపోవడం కవుల ఆవేదనకు గురి చేసిందని వారు అన్నారు.

# జీవో నంబర్ 49ని వెంటనే రద్దు చేయాలి

## సిఐటియు మందమర్రి డివిజన్ అధ్యక్షులు గంధం రవి



మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 21. ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఏజెన్సీ బంద్ లో భాగంగా మందమర్రి మండలం రామకృష్ణపూర్ లో సింగరేణి సివిక్, రైల్వే సైడ్ అడ్డలలో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు అధ్వర్యంలో నిరసన తెలుపుతూ జీవో కాఫీలను సోమవారం ధగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ అధ్యక్షులు గంధం రవి మాట్లాడుతూ.... బీజేపీ మోడీ ప్రభుత్వం ఆదివాసీ,పేదలను వారి గ్రామల నుంచి,భూముల నుంచి వెళ్లగొట్టడం కోసం అనేక చట్టాలు తీసుకురావడం జరిగిందన్నారు.వీటిని రాష్ట్రంలో అమలు జరపడం కోసం బిజెపి మోడీ ప్రభుత్వానికి మద్దతుగా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం జీవో నంబర్ 49 తీసుకురావడం జరిగిందన్నారు. ఈ జీవో అమలు జరపడం కోసం దొడ్డి దారిన ప్రయత్నాలు చేస్తున్నదని,దీని వలన 339 గ్రామాలు,3 లక్షల ఎకరాల భూమిని ఆదివాసీలు,పేదలు కోల్పోవడం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచిర్యాల జిల్లాలో ఇప్పటికే కవ్వల్ టైగర్ జోన్,ప్రాణహిత కృష్ణ జింకల ప్రాంతం,శివ్వారం మొసళ్ళ కేంద్రం పేర్లతో ఆంక్షలు విధించడం జరిగిందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి ఆదివాసీలకు,పేదలకు వ్యతిరేకంగా, వారి జీవితాలను పూర్తిగా నాశనం చేసేలా ఉన్నాయన్నారు. అలాగే కార్మిక వర్గాన్ని కార్పొరేట్లకు, బడాపెట్టుబడిదారులకు బానిసలను చేసే కుట్రలను కూడా బిజెపి మోడీ ప్రభుత్వం, కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో ఆదివాసీ, గిరిజన, పేదలే కాకుండా కార్మికవర్గం కూడా తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధాలను విరమించుకోకుంటే ఐక్యపోరాటాలను ఉధృతం చెయ్యడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు పెద్దలచ్చన్న, లక్ష్మి, స్వరూప, రాజేశ్వరి, రాజయ్య, బానయ్య, రవీందర్, వెంకటేషశ్వర్ రావు, నరేష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.





# ఆత్మ హత్య చేసుకొన్న యువ రైతు పార్థివ దేహానికి నివాళులర్పించిన...

## తొర్రూర్ మాజీ జడ్పీటిసి మంగలపల్లి శ్రీనివాస్...

మన సాక్షి గొంతుక /తొర్రూర్ జులై 21.తొర్రూర్ పట్టణ కేంద్రానికి చెందిన తొర్లికొండ సర్వేశ్వరరావు గత30 సంవత్సరాల క్రితం గుంటూరు ప్రాంతం నుంచి తొర్రూర్ పట్టణ కేంద్రానికి బతుకుదెరువు కోసం వచ్చి ఈ ప్రాంతంలో కౌలు రైతుగా స్థిరపడి జీవనం సాగిస్తున్నాడు, పంటల మీద అధిక పెట్టుబడులు పెట్టి ఆర్థిక సమస్యలతో సతమతమవుతు వారి నివాస గృహంలో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడ్డ యువరైతు సర్వేశ్వరరావు పార్థివ దేహానికి తొర్రూర్ మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ..వారి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు,ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఎమ్మెస్ భాను, చాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రెటరీ తల్లాడ హీరాధర్, బిఆర్ఎస్ యువ నాయకుడు ధరావత్, శశి కుమార్, శేఖర్ ,వెంకటేశ్వర్లు, లక్ష్మి నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గంఅనుముల మండలం హాలియా మున్సిపాలిటీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంనందు ఏఐసీసీ సెక్రెటరీ ,ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ సంపత్ కుమార్ ని మరియు ఎమ్మెల్సీ,నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి,పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికిన నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్,రాజ ప్రసాద్,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పగాడాల నాగరాజు, మాజీ ఉపాధ్యక్షులు మేరావత్ ముని నాయక్ ,యువజన కాంగ్రెస్ నాయకులు మేకల శ్రీకాంత్,సళ్ళ హన్మంత్ రెడ్డి,సురేష్ గౌడ్ మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారులను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండన్న

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గంధర్వేశిపురం , శ్రీ శ్రీనివాస ఫంక్షన్ హాల్ నందు,అనుముల మండలం, ముక్కామల గ్రామ వాస్తవ్యులు అయినటువంటి కుక్కల నగేష్ – వసంతల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొని చిన్నారులు మధులత,వర్షిత మరియు మోహన్ లను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండన్నవీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, అనుముల మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ ఛైర్మన్ బుర్రి రామిరెడ్డి,కుక్కల ఎల్లయ్య,ఆర్.వెంకటయ్య,వంగాల భాస్కర్ రెడ్డి,శీలం సైదిరెడ్డి, కోడుమూరు వెంకటరెడ్డి, బుసిరెడ్డి మట్టా రెడ్డి,చామల జయంత్ రెడ్డి,గజ్జల నాగార్జున రెడ్డి,ఇస్రం లింగస్వామి,పోలోజు రమేష్ చారి,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి,షేక్ అబ్దుల్ కరీం,నితిన్ మరియు ముక్కామల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ మృతిపట్ల బీసీ సంఘాలు సంతాపం

మన సాక్షి గొంతుక ప్రతినిధి : రామకృష్ణాపూర్, జులై 21. తెలంగాణ ఉద్యమకారుడు ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ మృతి పట్ల ఐబి చౌరస్తాలో తీన్మార్ మల్లన్న టీం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ, బీసీ జేఏసీ వడ్డేపల్లి మనోహర్ , బిసి సమాజ్ ఉమ్మడిజిల్లా అధ్యక్షులు నారెడ్ల శ్రీనివాస్, బిసి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ వివిధ బిసి సంఘాల ఆధ్వర్యంలో సోమవారం సంతాప సభ ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ....ఒక జర్నలిస్టు గా తన జీవితాన్ని ప్రారంభించి , కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించి తెలంగాణ సమాజం కొరకు తన ఉద్యోగాన్ని వదిలి తెలంగాణా సాధనకై కొట్లాడిన బహుజన మేధావి ప్రొఫెసర్ ప్రభంజనం యాదవ్ అని గుర్తుచేశారు . మహాత్మ జ్యోతిబా పూలే , బిఆర్ అంబెడ్కర్ ల ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం కొరకై పోరాడిన వ్యక్తి ప్రభంజనం యాదవ్ అని తెలిపారు. ఆయన పోరాటాలను గుర్తుచేస్తూ ప్రస్తుతం జరుగుతున్నా సామాజిక న్యాయం కొరకై ప్రతిఒక్కరు ముందుకు రావాలని . బహుజన మేధావుల ఆశయ సాధనకై మనవంతు పోరాటం చెయ్యాలని మన హక్కులను మనం సాధించుకోవాలని తెలిపారు . అనంతరం ప్రొఫెసర్ ప్రభంజనం యాదవ్ చిత్రపటానికి మూలమాల వేసి వారికి ఘన నివాళులు తెలిపారు . ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి దాస్యపు దీపక్ , కార్యదర్శి పాడాల శివతేజ వివిధ బిసి సంఘాల నాయకులు గజెల్లి వెంకన్న, రాజన్న యాదవ్, నామిని రాజన్న, మాదాసు రాజేష్, దురిశెట్టి రాజేంద్రప్రసాద్, భీమ్సేన్, దాంసరి రాజన్న చారి, అంకం సతీష్, సల్మాన్ ఖాన్, పెద్దల్ల చంద్రకాంత్, ఎండి లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.




# భద్రత ప్రమాణాలు పాటిస్తూ స్వీయ రక్షణతో పని చేయాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి:మందమర్రి జులై 21.భద్రత ప్రమాణాలు పాటిస్తూ స్వీయ రక్షణతోపనిచేస్తే ప్రమాదాలను నివారించవచ్చని మందమర్రి ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ విజయ్ ప్రసాద్, బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ రఘుకుమార్ లు అన్నారు. సోమవారం ఎస్ డి టి సి (స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్) లో ఈ.పి ఆపరేటర్స్, ఎం.వి డ్రైవర్లకు రెండు రోజుల సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ అమలుపై శిక్షణ కార్యక్రమం, రక్షణ అంతర్గత విభాగంచే ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ.పి ఆపరేటర్స్, ఎం.వి డ్రైవర్స్ భద్రత ప్రమాణాలు పాటిస్తూ, స్వీయ రక్షణతో, జాగ్రత్తగా పని చేయాలని, గనులలో ప్రమాదాల నివారణకు సి.ఎం.ఆర్ 2017 లో నిర్దేశించిన రెగ్యులేషన్ ప్రకారం సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ అమలుపరచడం, ఎస్.ఎం.పి పాటించాలని, ఏమైనా లోటుపాట్లు ఉంటే సంబంధిత సూపర్వైజర్లు, అధికారులకు తెలియజేసి భద్రత చర్యలు చేపట్టి ప్రమాదాలు నివారించాలని అన్నారు. సింగరేణిలో రక్షణ పెంపొందించడానికి యాజమాన్యం చక్కటి బాధ్యతలు,శిక్షణ కార్యక్రమాలు చేపడుతుందని గుర్తు చేశారు.ఈపీ ఆపరేటర్స్, ఎంవి డ్రైవర్స్ అన్ని రక్షణ చర్యలను పూర్తిగా అవగాహన చేసుకోని ప్రమాద రహిత సింగరేణిగా లక్ష్యాన్ని సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భూ శంకరయ్య, ఏ.ఐ.టీ.యూ.సీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ,వృత్తి శిక్షణ కేంద్రం మేనేజర్ శంకర్, రక్షణాధికారి విజయ్ కుమార్,వృత్తి శిక్షకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీ బిల్లుపై హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ శ్రేణులు...

42%శాతం రిజర్వేషన్ తో తెలంగాణ పల్లెల్లో బీసీలే అగ్ర భాగం
అన్ని వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి...కాంగ్రెస్ నాయకులు

మన సాక్షి గొంతుక/మల్యాల, (నేరెళ్ళ శ్రీనివాస్ )మల్యాల మండల కేంద్రంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీలకు 42% రిజర్వేషన్ కేటాయించినందున సోమవారం మల్యాల మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్ర పటలకు లకు పాలాభిషేకం చేశారు. ఈ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమలు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు పనుల గురించి తెలిజేస్తూ రాభోవు స్థానిక ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థి ని భారీ మెజారిటీ తో గెలిపించుకొవాలని దిశా నిర్దేశం చేయడం జరిగింది. అలాగే అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గారి జన్మదిన సందర్భంగా మల్యాల మండల కేంద్రంలో కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏ ఎం సి ఛైర్మెన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, దారం ఆది రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, మ్యాక లక్ష్మణ్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నాగులపేట సంజీవ్, ముత్యాల రామలింగారెడ్డి,బండి రవి, బాలే శ్రీనివాస్, కోలా రాజేశం,నక్క అనిల్, కటుకం వినయ్, బాలే హనుమండ్లు, ఎం.డి ఇమామ్,నల్లపు మల్లేశం, దూడం రామాంజనేయులు,కొలకాని మారుతీ,సంత ప్రకాష్ రెడ్డి,దూస వెంకన్న, ఎం.డి రఫిక్,కర్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 22 జులై 2025



# మానవత్వాన్ని చాటుకున్న అంబేద్కర్ సంఘ సభ్యులు

-బాలరాజు కుటుంబానికి 27వేల 500 రూపాయలు ఆర్థిక సహాయం

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామానికి చెందిన బాలరాజ్, డప్పు కళాకారుడు. గత వారం రోజులు క్రితం మరణించారు. సోమవారం దశదినకర్మ సందర్భంగా వారి కుటుంబానికి యూత్ సభ్యులందరూ వారి కుటుంబానికి అండగా నిలవాలని, సంకల్పించుకొని, చేయి చేయి కలిపి, తోచినంత సహాయాన్ని చేయాలని నిర్ణయించుకున్నారు. అడిగితే లేదనక సంఘ సభ్యులందరూ స్పందించి తమ వంతుగా తోచిన సహాయం అందజేశారు. మృతుని కుటుంబానికి సహాయం చేయాలన్న సంకల్పంతో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో 27వేల 500 రూపాయలు ఆర్థిక సహాయం అందించి ఉదరాతను చాటుకున్న అంబేద్కర్ యూత్ సంఘ సభ్యులు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సంఘ సభ్యులందరూ పాల్గొన్నారు.




# జీవీటీవీసీ లో ఫ్రంట్ లైన్ సూపర్వైజర్స్ కు స్ట్రక్చర్ ట్రైనింగ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి: మందమర్రి జులై 21. హెచ్ ఆర్ డి డిపార్ట్మెంట్ జి.వి.టి.సి మందమర్రి లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా ఇన్చార్జ్ జనరల్ మేనేజర్ విజయ్ ప్రసాద్, బెల్లంపల్లి రీజినల్ సేఫ్టీ జి.ఎం రఘుకుమార్ పాల్గొని ఫ్రంట్ లైన్ సూపర్వైజర్లకు స్ట్రక్చర్ ట్రైనింగ్ ప్రోగ్రాము ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఈకార్యక్రమం జి.వి.టి.సి.లో 12 రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రమాదాలు లేని బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతను సాధించడమే సింగరేణి సంస్థ ముఖ్య ఉద్దేశం అన్నారు. సంస్థ మునుగడకు సూపర్వైజర్ల పాత్ర చాలా కీలకమని అన్నారు. కనుక ఈ కార్యక్రమంలో తమ నైపుణ్యాలను మెరుగుపరచుకొని సంస్థ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమం వల్ల మనిషి నైపుణ్యత మెరుగుదల అవుతుందని, తద్వారా రక్షణ పెరుగుతుందని, దీని ద్వారా ఉత్పత్తి పెరగడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ శిక్షణ కాలంలో శిక్షకులు చెప్పే పూర్తి మెలకువలను నేర్చుకొని, సింగరేణి అభివృద్ధికి దోహదపడాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భూ శంకరయ్య, ఏఐటీయూసీ మందమర్రి ఏరియా బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, జి.వి.టి.సి మేనేజర్ శంకర్, విటిసి శిక్షకులు అశోక్ కుమార్, సూపర్వైజర్లు పాల్గొన్నారు.



# వరద నీటిలో ఎల్ గోవిందపురం రైతు వేదిక

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్లు మండలంలోని ఎల్ గోవిందాపురం గ్రామంలో నిర్మించిన రైతు వేదిక రెండు సంవత్సరాలుగా వరద నీటి ముప్పులో నిలబడిన స్థితిలో ఉంది. వర్షం పడితే చాలు ఊరంతా నీట మునిగిపోతుంది.స్థానికుల నివాసాలు,పంట పొలాలు,ప్రజా ఆస్తులన్నీ ప్రమాదంలో పడుతున్న సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదు. ఆరోగ్యశాఖ ఎప్పుడు జ్వరాల ముప్పుతో క్యాంపులు ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.రైతులు, గ్రామస్తులు గత రెండేళ్లుగా శాశ్వత పరిష్కారం కోరుతూ వినతులు చేస్తున్నా స్పందన లేదు.బోనకల్లు మండలంలోని గోవిందపురం (ఎల్) గ్రామంలోని రైతు వేదిక స్థానికులకు ఎంతో ఉపయుక్తంగా ఉండాలి. కానీ వరద కాలంలో ఇది వరదనీటిలో మునిగిపోతూ ప్రజలకు అసౌకర్యం కలిగిస్తోంది.చిన్న వర్షం పడితే చాలు రైతు వేదిక పరిసర ప్రాంతాలు మడమ మట్టిగా మారిపోతున్నాయి. వినతులు లెక్క చేయని అధికారులు.ఈ సమస్యపై గ్రామస్థులు ఎప్పటికప్పుడు ఎంపీడీవో, ఎం.పి.ఓ, పంచాయతీ అధికారులు తదితరులకు పలుమార్లు విజ్ఞప్తి పత్రాలు ఇచ్చారు.కానీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. సమస్యను చూచిన అధికారులు ఊరేగింపులుగానీ, పరిశీలనలుగానీ చేసి సరిపోయినంత పనిగా విరమించుకున్నారు.శాశ్వతంగా పజల ఆరోగ్యాన్ని కాపాడటంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్ చేస్తున్నారు.తీవ్ర నిరసనకు రంగం సిద్ధం ఇకపై చర్యలు తీసుకోకపోతే గ్రామస్థులు పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నారు. గ్రామం అభివృద్ధిలో రైతు వేదిక కీలకంగా మారాల్సిన సమయంలో వరద నీటిలో మునిగిపోవడం శోచనీయం.ఇదే తీరుతెన్నులు కొనసాగితే ప్రభుత్వం ప్రకటించిన గ్రామాభివృద్ధి లక్ష్యాలు అర్థం కోల్పోతాయనే సందేహం లేదు.

# ఘనంగా ఇందిరా శక్తి సంబరాలు

-మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:



ఘనంగా ఇందిరా శక్తి సంబరాలు మండల కేంద్రం శాస్త్ర గార్డెన్ లో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి 7 లక్షల కొట్లా రూపాయలను ప్రతి పేదవారి పై మోపి ప్రజలందరిని నట్టేట ముంచారాని అయన దుయ్యాబట్టారు. కుటుంబ పాలనను పారాదోలి రాష్ట్రములో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసుకోవడంతో మహిళా అభివృద్ధి కోసం కృషి



చేస్తుందన్నారు. అలాగే మహిలందరిని కోటిశ్వర్లను చెయ్యాలని ప్రభుత్వం కృతనిశ్చయతంతో పని చేస్తుందన్నారు. నేడు మహిళలు గౌరవంగా ఉండటం కోసం మహిళలకు ప్రత్యేకంగా పెట్రోల్ బంకులు కేటీయించడం జరిగిందన్నారు, పలు ప్రాంతాలలో పెట్రోల్ బంకులు నడిపించే స్థాయికి మహిళలు రావడం జరిగిందన్నారు.3640 సంఘాలకు రూ. 4 కొట్లా వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగిందాన్నారు. మహిళల కోసం ఎన్నికలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కలిపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్, పిఎస్సిఎస్ చైర్మన్ పాండురంగ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఈసీ శేఖర్ గౌడ్, రాచర్ల వెంకటేశ్వర్లు, కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర సేవాదళ్ ఉపాధ్యక్షులు మంకాల దాసు, జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి, ముత్యాల రాజశేఖర్ రావు, నాలుగు మండలలా సహకార సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కలిసిన కౌశి హరి మాజీ ఎమ్మెల్యే.

## పుట్ట మధు టిబిజికే..ఎస్.ఇన్చార్జి ని.శాలువాతో సన్మానించిన నాయకులు

మన //సాక్షి //గొంతుక//గోదావరిఖని//ఇటీవల సింగరేణి కార్మిక సంఘం టి బి జి కే ఎస్ ఇంచార్జ్ గా నియమితులై మొదటిసారిగా గోదావరిఖని కి విచ్చేసిన మాజీ మంత్రి శ్రీ కొప్పుల ఈశ్వర్ గారిని ఈరోజు ఇల్లందు గెస్ట్ హౌజ్ లో కలిసి స్వాగతం తెలియజేసారు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షుడు కౌశిక హరి

# “ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల సీసీ రోడ్లు శంకు స్థాపన కార్యక్రమం”

శంకుస్థాపనకు ముఖ్యఅతిథిగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క






మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండల పరిధిలో రావినూతల గ్రామం సిసి రోడ్ల కార్యక్రమానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కు శంకుస్థాపన చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ రావినూతల గ్రామ ఎస్సీ సబ్ ప్లాన్ సీసీ రోడ్ల కు కోటి 62 లక్షల రూపాయల నిధులను మంజూరు చేసామని అన్నారు. నెలరోజుల క్రిందట రైతులకు భరోసాగా రైతు భరోసా నిధులను విడుదల చేసాము.ఇందిరమ్మ పథకం పేదవారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, గ్రామాభివృద్ధి కోసం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మరింత కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లూరి రవి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోత్ శ్రీను నాయక్,సొసైటీ చైర్మన్ మైనేని నారాయణ, ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు వై.హేమూన్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆవునూరి సత్యనారాయణ,యస్ సి సెల్ తాళ్లూరి శ్రీను,కొత్తపల్లి రవి, తాళ్లూరి రాంబాబు,శ్రీ పాటి నాగరాజు,యువజన కాంగ్రెస్ నాయకులు ఇండ్ల నాని, బోయినపల్లి వెంకటేశ్వర్లు,షేక్ జమాలుదిన్,వట్టికొండ రామక్రిష్ణ, గణపారపు వెంకటేశ్వర్లు,భద్రు నాయక్,గంగరాజు,మహిళా నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు